కొనసాగుతున్న వేసవి శిక్షణ శిబిరం

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం సందర్భంగా సోమవారం బుక్ రీడింగ్ స్టోరీ టెల్లింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జగన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాల వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందని గ్రంథాలయాన్ని ప్రతిరోజు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం గ్రంథాలయ అధికారి జగన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

నిత్యయోగాతో శారీరక, మానసిక రుగ్మతలు దూరం

జిల్లా కలెక్టర్ విజయ్‌కృష్ణన్

విశాలాంధ్ర - గొలుగొండ: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్అన్నారు. సోమవారం గొలుగొండ మండలం కృష్ణదేవి పేట అల్లూరి సీతారామరాజు సమాధుల వద్ద యోగాంధ్ర పేరుతో 1000 మందితో నిర్వహించిన యోగ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా అల్లూరి గంటం దొర సమాధులను విగ్రహాలకు సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగ అనేది ప్రతి ఒక్కరు నిరంతరం చేయాలని పిలుపునిచ్చారు. యోగతో శరీరంలో ఉన్న వివిధ రోగాలకు యోగ తో నయం చేస్తాయని తెలిపారు. యోగా చేయడం ద్వారా మానవ జీవిత కాలం పెరిగి ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి గ్రామంలో యోగాను నేర్పించాలని సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరు యోగాసనాలను ప్రజలు అందరికీ తెలియజేసి నేర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డిఓ కెవి రమణ, అడిషనల్ అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ జ్యోతి, జిల్లా ఆయుష్ అధికారి లావణ్య , జిల్లా పర్యాటక అధికారి. మనోరమ, తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో మేరి రోజ్, సీఐ రేవతమ్మ, నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ కనకారావు, కృష్ణ దేవి పేట ఎస్ఐ వై తారకేశ్వరరావు, సర్పంచ్ లోచల సుజాత, ఎంపీటీసీ చింతల బుల్లి ప్రసాద్, మాజీ జడ్పీటీసి చిటికెల తారక వేణుగోపాల్ పాల్గొన్నారు.

అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగులలో ఈ నెల 3న జరిగే శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీనాధు శ్రీనివాసరావులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తాగునీరు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గ్రామంలో పారిశుద్యం మెరుగుపర్చామన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండుగ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు.

ప్రజల నుండి అర్జీలు స్వీకరణ

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యనారాయణరావు, కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వి.ఎస్.సుబ్బలక్ష్మి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి.రామారావు, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, జిల్లా ఎక్సైజ్ అధికారి వి.సుధీర్, జిల్లా రవాణా శాఖ అధికారి జి.మనోహర్, జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఆర్.వెంకటరమణ, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర - పాయకరావుపేట: జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థి దేవి డేవిడ్ జాన్సన్ కేటగిరీ విభాగంలో ఆల్ ఇండియా 1353వ ర్యాంక్ సాధించాడని విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్.విజయ్ ప్రకాష్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని మంగవరం గ్రామానికి చెందిన పోసిన సూరిబాబుకు రూ.49,252 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుని నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పెదిరెడ్డి చిట్టిబాబు, టీడీపీ మండల అధ్యక్షులు చించలపు ప్రదీప్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంకిపాటి వెంకటేశ్వరావు, మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, గొర్రెల రాజబాబు, చింతకాయల రాంబాబు, గోవింద్, కొండబాబు, గూటూరు రామ గోవిందు, దేవవరపు ఆనంద్ కుమార్, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే క్రాసింగ్ కేబుల్ పునరుద్ధరణ

విశాలాంధ్ర - కశింకోట: గత మూడు సంవత్సరాల క్రితం వర్షాల కారణంగా 11కేవి తాళ్ళపాలెం రెక్స్ 02 ఫీడర్ సోమవరం గ్రామం వద్ద రైల్వే భూగర్భ కేబుల్ రిపేర్ అయింది. అప్పటి నుంచి బుచ్చియ్యపేట మీదగా విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది. మాజీ మంత్రి, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ చొరవతో ఈఈ ఎస్.రామకృష్ణ, డిఇఇ, అగనంపూడి డి ఎస్ ఎస్ ప్రసాద్, విద్యుత్ సిబ్బంది రైల్వే క్రాసింగ్ కేబుల్ సోమవారం పునరుద్ధరించారు. సోమవరం గ్రామం ఏఎస్ పేట, ఏనుగు తుని, గంటవానిపాలెం, కొత్తపల్లి, పేరంటాలుపాలెం, జోగరావుపేట, బుచ్చియ్యపేట, చిన ఏనుగుతుని గ్రామాల విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నిరంతర విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు హాజరయ్యారు.

విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ

విశాలాంధ్ర - అనకాపల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకే వాసవి క్లబ్ రూరల్ పచ్చిగోళ్ళ కుటుంబం ఇంటర్నేషనల్ వారి సహకారంతో విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పచ్చికూర రాము, శ్రీ నూకాంబిక ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను చేతుల మీదుగా అందజేశారు. ముందుగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో సమాజానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చేవిధంగా ఉన్నతమైన విద్యను అభ్యసించి ముందంజలో ఉండాలని అతిథులు ప్రోత్సహించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఓరిగంటి నాగమణి, ప్రోగ్రాం చైర్మన్లు బిజెపి సీనియర్ నాయకులు గంగపుర నాగేశ్వరరావు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాండ్రేగుల దుర్గాప్రసాద్, పివిఎన్ నాగజ్యోతి, అమరజీవి పొట్టి శ్రీరాములు భవన నిర్మాణ నిర్వాహకులు పిఎంఎల్ నరసింహ మూర్తి పాల్గొని విజయవంతం చేశారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

- ఎంపీడీవో కెఎస్ కొండలరావు

విశాలాంధ్ర - యలమంచిలి: స్థానిక మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 3వ తేదీన ఉదయం జరగనుందని ఎంపీడీఓ కెఎస్ కొండలరావు అన్నారు. ఈ సమావేశం మేడపైన ఉన్న సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీపీ గోవింద్ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ఎంపీటీసీలు, సర్పంచ్లు, పలు శాఖలకు చెందిన అధికారులు హాజర్ కానున్నారని తెలిపారు.

డీసీసీబీ చైర్మన్ కోనను కలిసిన దుర్గాప్రసాద్

విశాలాంధ్ర- సబ్బవరం: విశాఖ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన కోన తాతారావును జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమవారం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గండి దుర్గాప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దుస్సలువా కప్పి పూలగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వార్డు సభ్యులు కొల్లి కృష్ణ, గండి కనకరాజు, జనసేన నాయకుడు పల్లా రమణ పలువురు యువకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే బియ్యం

విశాలాంధ్ర - యస్.రాయవరం: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వృద్ధులు వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ డిపో వారు బియ్యం అందించాలని ఆదేశాలతో సోమవారం ధర్మవరం గ్రామంలోని కూటమి నాయకులు పంపిణీ చేశారు. రేషన్ డిపో నుంచి సోమవారం ఉదయం డీలర్లు చెప్పిన విధంగా వృద్ధులు వికలాంగులను గుర్తించి నేరుగా ఇవ్వడమో అభినందనీయమని కూటమి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కలిగట్ల మాణిక్యం, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు, టిడిపి సీనియర్ నాయకులు నాగిరెడ్డి అప్పారావు, గేదెల నాయుడు, కర్రీ భాను, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేయండి

- ప్రజల కోసం పని చేయని రోజు నేనే రాజీనామా చేస్తా
- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర - రాంబిల్లి: థీమ్ బేస్ యోగా నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల నుసారం రాంబిల్లి మండలం మామిడివాడ కొత్తూరు గ్రామంలో ఈ నెల 9న నిర్వహించబోయే యోగాంధ్ర కార్యక్రమంలో 2000 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ యోగాలో 2000వరకు భాగస్వాములు అయ్యే విధంగా యోగా సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. అనంతరం కొత్తూరు గ్రామంలో తడి చెత్త పొడి చెత్త డస్ట్ బిన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా గ్రామస్తులకు పంపిణీ చేశారు. తాను ఏ రోజైతే ప్రజల కోసం పనిచేయలేదో అదే రోజున రిజైన్ చేసి వెళ్ళిపోతానన్నారు. ప్రజల కోసమే ప్రజా ప్రతినిధులందరూ పార్టీలతో సంబంధం లేకుండా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాంబిల్లి మండల టీడీపీ జనసేన అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు, పప్పల నూకన్న దొర, టిడిపి, బిజెపి గ్రామ ప్రజలు పెద్దలు యువకులు తదిరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చేదెప్పుడు

ఎంపీపీ రెడ్డి జగన్మోహన్

విశాలాంధ్ర - కే.కోటపాడు: సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసినందుకు నిరసనగా జూన్ 4న వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి జగన్మోహన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం తన స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించి గోడ పత్రికను విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా ఆరోజు మండలంలోని 32 పంచాయతీల నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తామని, మండల కేంద్రం కే.కోటపాడు నుండి ప్రారంభమై నియోజకవర్గ కేంద్రం మాడుగులలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు నాయకత్వంలో ఈ ఆందోళన కార్యక్రమం చేపడుతున్నామన్నారు. వైసిపి కార్యకర్తలు, అభిమానులు ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జగన్మోహన్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రొంగలి సూర్యనారాయణ, వైసీపీ నాయకులు ఏటుకూరి రాజేష్, గొర్రెపోటు వెంకట్రావు, చీపురుపల్లి అచ్చిబాబు, ఏ.సాయి ప్రసాద్, గంతకర్ల సతీష్, రొంగలి శంకర్రావు, సమ్మెంగ అప్పారావు పాల్గొన్నారు.

వైసీపీ పీడ విరగడై ఏడాది సందర్భంగా సంక్రాంతి, దీపావళి వేడుకలు

విశాలాంధ్ర - యలమంచిలి: నియోజక వర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ సుపరిపాలన మొదలై ఏడాది పీడ విరగడై ఏడాది పూర్తయిన సందర్భంగా సంక్రాంతి - దీపావళి చేసుకుందామని పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగించిన వైసీపీ మూకలను రాష్ట్ర ప్రజలు తరిమివేసి ఏడాది పూర్తయిందని, కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై చేస్తున్న సుపరిపాలనకు ఒక వసంతం పూర్తయింది అని తెలిపారు. ఈ శుభ తరుణాన్ని పురస్కరించుకుని పండగ చేసుకుందామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ వేడుకలు మహిళలతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. పీడ విరగడై ఏడాది అయిన సందర్భంగా సాయంత్రం దీపావళి మాదిరిగా దీపాలు వెలిగించండి ఈనెల 4వ తేదీన యలమంచిలి నియోజకవర్గంలో గ్రామాల్లో సంక్రాంతి దీపావళి పండుగను కలిపి చేసుకుందాము ఉదయం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటకుట్టి రమేష్, కొటారు శ్రీనివాసరావు, బద్దవు శ్రీను, లాలం సోమనాయుడు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4వ తేదీన వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఈనెల 4వ తేదీన వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ తహశీల్దార్ గారా ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం గడుస్తున్నా పథకాలు అమలు చేయకపోవడంతో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి లంక సూర్యనారాయణ, దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీను, పార్టీ పట్టణ అధ్యక్షుడు ధనిశెట్టి సత్య మహేష్, దేవవరపు రాజేష్ ఖన్నా, ధనిశెట్టి తిరుమలేశ్వర రావు, జగతా శ్రీనివాస్, కొప్పిశెట్టి రామ్మోహన్, కేసనకుర్తి సత్తిబాబు, పోసిన వీరబాబు, రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా బీమా చెక్కు పంపిణీ

విశాలాంధ్ర- మునగపాక :మండలంలో పాటిపల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు కోయిలాడ మారుతి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. యలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ సూచన మేరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం ద్వారా ఐదు లక్షల బీమా చెక్కును ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు చేతుల మీదుగా మారుతి తల్లికి చెక్కును మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు టెక్కలి పరశు రాం,ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, పి. మూర్తి, డి.రామచంద్రరావు,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ తవ్వకాలు నిరోధానికి టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు

విశాలాంధ్ర - చోడవరం: నియోజకవర్గంలో ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ తవ్వకాలు పై అందిన ప్రజా ఫిర్యాదులు, జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు డిమాండ్‌కు స్పందనగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు చోడవరం మండల తహశీల్దార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వారు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఇసుక మరియు గ్రావెల్ అక్రమ త్రవ్వకాలను నియంత్రిం చడానికి, గ్రామ అధికారులతో కలిసి టాస్క్ ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేస్తూ తహశీల్దార్ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఈ చర్యలు స్థానికంగా జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో సహాయపడతాయని ప్రజలు ఆశిస్తున్నారని తెలియజేశారు. తహశీల్దార్ ఉత్తర్వులపై జనసేనాని రాజు స్పందిస్తూ పక్రుతి సహజ వనరులును కాపాడుకోవడం, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వ అధికారులు ఈ అక్రమాలపై పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, అక్రమంగా త్రవ్వకాలు చేస్తున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి అని కోరారు.

6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని మంచాల ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశానికి ఏప్రిల్ 21న జరిగిన ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఫలితాలు ఇటీవల విడుదల అయ్యాయని ఎంపికైన అభ్యర్థుల జాబితా సరిచూసుకోవడానికి వీలుగా పాఠశాలలో ప్రదర్శించామని ప్రధానోపద్యాయురాలు చరకాపు వెంకట లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెరిట్ కం రోస్టర్ ఆధారంగా సెలెక్షన్ జరుగుతాయన్నారు. సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు తమ కాస్ట్, ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ సర్టిఫికెట్, మూడు పాస్‌పోర్ట్ ఫోటోలతో విద్యార్థులు పాఠశాలకు హాజరు కావాలన్నారు. పాఠశాలలో వెంటనే సీటు కన్ఫర్మ్ చేసుకోవాలని తెలిపారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం

విశాలాంధ్ర - సబ్బవరం: పుస్తక పఠనంతో విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయం అధికారిణి వి.శిరీష అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక సబ్బవరం శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా సోమవారం విద్యార్థులకు న్యూస్ పేపర్ చదవడం, పేపర్ క్రాఫ్ట్ చేయడంపై అవగాహన కల్పించారు. విద్యార్థులు రకరకాల కాగితాలతో మంచి ఆకృతులలో డిజైన్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలలో ఉన్న దాగివున్న సృజనాత్మ శక్తిని వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రహదారులు దుస్థితిపై సీఎంను కలుస్తా

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం నియోజకవర్గంలో ధ్వంసమైన బి.ఎన్. రహదారులు దుస్థితి, ప్రజల ఇబ్బందులపై సి.ఎం. చంద్రబాబును కలసి నివేదిస్తామని చోడవరం జనసేన నియోజక వర్గ ఇన్‌చార్జ్ పి.వి.ఎస్.ఎన్.రాజు సోమవారం మీడియాకు ఓ ప్రకటనలో తెలియజేసారు. రహదారులు పూర్తిగా ధ్వంసమై, ప్రయాణికులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజా రవాణాకు, అత్యవసర సేవలకు ముఖ్యమైన ఈ రహదారి నిర్మాణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలన గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిందని తెలిపారు. దాంతో ప్రజలు నిత్యం ప్రమాదాలను, తీవ్ర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో రహదారుల నిర్మాణాన్ని అత్యవసరంగా చేపట్టాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితిని సి.ఎం. దృష్టికి తీసుకెళ్లేందుకు, ఆయనను ప్రత్యక్షంగా కలవడానికి ముఖ్యమంత్రి కార్యాలయానికి లిఖితపూర్వకంగా సమయ అభ్యర్థన పంపినట్లు వెల్లడించారు. దీంతో రహదారి నిర్మాణ పనులు ప్రారంభమై, ప్రజలకు రక్షణ, రవాణా సౌలభ్యం కలుగుతుందని ఆకాంక్షించారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

రొయ్యల పరిశ్రమ వద్ద గుడివాడ గ్రామస్తులు నిరసన

విశాలాంధ్ర - యస్.రాయవరం: రొయ్యల పరిశ్రమ నిర్మాణ సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని గుడివాడ గ్రామస్తులు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని గుడివాడ రెవిన్యూ పరిధిలో ఉన్న సాయి మెరైన్ ఆక్వా పరిశ్రమ వద్ద గ్రామ సర్పంచ్ దూళి శ్రీనుబాబు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమ నిర్మాణం పనులు ప్రారంభించే సమయంలో గ్రామపంచాయతీ గ్రామసభ తీర్మానం సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. ముఖ్యంగా పరిశ్రమలో వ్యర్థ జలాలు పంట కాలువ లోకి విడుదల చేయమని ఇచ్చిన హామీ అమలు చేయట్లేదని అంతేకాకుండా సిఎస్ఆర్ నిధులు ఇవ్వకుండా గ్రామ అభివృద్ధికి సహకరించట్లేదని అన్నారు. స్థానికులకు ఉపాధి కల్పన పూర్తిస్థాయిలో అమలు చేయాలని అంతే కాకుండా ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత వంటి విషయాల్లో పరిశ్రమంలో నిబంధనలు పాటించాలని అన్నారు. ఎన్నిసార్లు చెప్పిన పరిశ్రమ యాజమాన్యం ఎందుకు గ్రామంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. అంతలో పరిశ్రమ మేనేజర్ రఘు నిరసన వద్దకు వచ్చి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినతిపత్రం ఇచ్చిన తర్వాత మేనేజింగ్ డైరెక్టర్ కు మీ సమస్యను తెలియజేస్తానని చెప్పడం జరిగింది. 9వ తేదీ లోపల పరిష్కరించకపోతే ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ నిరసన దీక్షకు సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యుడు ఎం అప్పలరాజు, డిహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు పిల్లి వీర్రాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.సత్యనారాయణ, నల్లపరాజు వెంకటరాజు, పోలుమూరు అప్పలరాజు, బొట్టా రాంబాబు, నల్లపరాజు శ్రీపతి రాజు, దార బోయిన నానాజీ, పత్సమట్ల జోగిరాజు, వర్మ తదితరులు పాల్గొన్నారు.

క్షయవ్యాధి నిర్మూలనకు
కలిసికట్టుగా కృషి చేద్దాం

ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ - టీబీ ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: క్షయవ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ తన ఛాంబరు లో "ఇంటెన్సిఫైడ్ టిబి క్యాంపెయిన్ - టీబీ ముక్త్ భారత్ అభియాన్-2025" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి టీ బీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని "నిక్షయ్ మిత్ర"గా రిజిస్ట్రేషన్ చేయించుకో వాల్సిందిగా ఆమె కోరారు. ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా జూన్ 4 న నుండి గ్రామ ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నుండి జిల్లా స్థాయి వరకు టి.బి. వ్యాధికి ఎక్కువగా గురయ్యే జనాభాను గుర్తించి లక్షణాలు ఉన్నవాళ్ళందరికి నాట్ పరికరాలపై కళ్ళ పరీక్ష చేయడం, వ్యాధి లక్షణాలు లేని వ్యక్తులకు ఎక్స్ రే తీయడం జరుగుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ చేసుకుని మన భారత దేశాన్ని క్షయ వ్యాధి లేని దేశంగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో పెద్దఎత్తున వైద్య ఆరోగ్య సిబ్బంది అందరు పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. చివరిగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా క్షయ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు,

పౌష్టికాహారం తదితర సమాచారంతో కూడిన గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో జిల్ల వైద్య ఆరోగ్య శాఖ అధికారి మరియు డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్ మరియు టీబీ అధికారి డాక్టర్.ఎం స్ వి కే. బాలాజీ, డాక్టర్ సి.హెచ్. ధాత్రి ప్రియ , వైద్య అధికారి డాక్టర్ ఎల్ శ్రావణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

4న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరించిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ

విశాలాంధ్ర - మునగపాక: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో వైసిపి రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 4న వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,అరకు పార్లమెంట్ పరిశీలకులు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించి ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మందు కూటమినేతలు సూపర్ సిక్స్ పథకాలు హామీలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన నేపథ్యంలో వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 4 నాటికి ఎన్నికల ఫలితాలు వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి సముచిత స్థానం: టీడీపీ

విశాలాంధ్ర- సబ్బవరం :పార్టీ కోసం కష్టపడే వారికి సముచిత స్థానం గుర్తింపు టిడిపి పార్టీలో ఎల్లప్పుడు ఉంటుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాల నాయుడు స్పష్టం చేశారు. మండలంలోని ఇటీవల పైడివాడ అగ్రహారం, సబ్బవరం గ్రామాలకు చెందిన ఎంపీటీసీ,మాజీ ఎంపీటీసీ, పలువురు కార్యకర్తలు రాజీనామా చేసిన విషయాన్ని అయన తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు విశ్రాంతి భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపు ఇవ్వడమే కాకుండా పార్టీలో సముచిత స్థానం ఇస్తుందని,అలాంటి తరుణంలో పార్టీకి కొంతమంది రాజీనామా చేయడం దురదృష్టకరమని అన్నారు. అయితే పైడివాడ అగ్రహారం గ్రామంలో ఎంపీటీసీ శీరం అప్పలరాజు ను 2021లో ఎంపీటీసీగా తెలుగుదేశం పార్టీ తరఫున గెలిపించిన ఘనత పార్టీకే దక్కుతుందని అన్నారు. అలాగే మాజీ ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మి దుర్గినాయుడు లను ఎంపీటీసీగా 2014లో గెలిపించిన ఘనత కూడా తమ పార్టీకి దక్కుతుందని అన్నారు. పార్టీలో కష్టపడిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని అయితే రాజీనామా చేసినవారు పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గండి బాబ్జి తమకు గుర్తింపు ఇవ్వలేదని,ఏ సమాచారం అందించలేదని మనస్థాపానికి గురయ్యారని ఇన్చార్జి పై బురద జల్లడం సరికాదని అన్నారు. అలాగే మండల కేంద్రంలోని కిల్లి వెంకట సత్యనారాయణ గతంలో రెండుసార్లు సబ్బవరం నుండి ఎంపీటీసీగా టిడిపి తరఫున పోటీ చేశారని అన్నారు. అయనకు యూనిట్ ఇన్చార్జిగా నియమించి పార్టీలో గుర్తింపు ఇవ్వడమే కాకుండా గౌరవప్రదమైన పదవిని ఇచ్చామని

అన్నారు. అలాగే రోమాల చంద్రశేఖర్ గతంలో వైసీపీలో ఉంటే టిడిపిలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం లో తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ పదవి బాధ్యతలు చేపట్టారని, అలాగే ఇటీవల సబ్బవరం మేజర్ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా పదవి ఇవ్వడం జరిగిందని అన్నారు. అలాంటప్పుడు నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జి పై వారు బురద జల్లడం సరికాదని, సమస్యలు ఏమైనా ఉంటే మండల కమిటీతో చర్చించాలని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా వారు చర్చలకు వస్తే వారి సమస్యలను ఇన్చార్జి సమక్షంలో చర్చిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు దాసరి వెంకటరమణ,బొబ్బరి కన్నారావు, గొర్లి చైతన్య, కోరాడ శ్రీనివాసరావు, గండి దేముడు, బలిరెడ్డి అప్పారావు, పోతల కనకరాజు, పళ్ళ తాతారావు, లెక్కల అప్పలనాయుడు, రెడ్డి దేముడు బాబు, సబ్బవరపు సత్యనారాయణ, ఎం. అక్కు బాబు, ఆకులు గణేష్,బొండా రాజు,పళ్ళ సన్యాసిరావు, కోన సోమేశ్వరరావు,గొర్లి సత్యనారాయణ, కోరుపోలు గోవింద తదితరులు పాల్గొన్నారు

51

ప్రమాద బీమా చెక్కు అందజేత

విశాలాంధ్ర- సబ్బవరం : ప్రమాదవశాత్తు మరణించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులకు సోమవారం మంగళగిరిలోని ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ సెంటర్ నందు నిర్వహించే కార్యక్రమంలో సంతాపం తెలియజేస్తూ, మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు గారు చేతుల మీదుగా ప్రమాద బీమా చెక్కులను అందజేస్తారు. అందులో భాగంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సహకారంతో సబ్బవరం మండలం నారపాడు పంచాయతీ బలిజపాలెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కోసూరి సూర్యారావు మరణించారు. మంగళగిరి ఆర్ ఆర్ ఆర్ కన్వెన్షన్ సెంటర్లో జనసేన పార్టీ క్రియాశీల కు సభ్యత్వం ఉండడం వల్ల ఐదు లక్షల రూపాయల బీమా చెక్ ను కొణిదల నాగబాబు చేతుల మీదుగా మరణించిన నామిని గా నమోదు చేసుకున్న ఆయన సతీమణి కోసూరు మంగమ్మకి అందించడం జరిగిందిలి ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు క్రియాశీలక వాలెంటైర్ బలిరెడ్డి రామకృష్ణ, పల్లి మంగరాజు ,జెట్టి అప్పలరాజు , కాపు శెట్టి సత్తిబాబు ,సాలాపు శ్రీను, సబ్బవరం నాయకులు పాల్గొన్నారు.